ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 05.06.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కొత్త ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసంలో ఎన్.డీ.ఏ భాగస్వామ్య పార్టీలు తమ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోడానికి  సమావేశమయ్యాయి.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోది, ఆయన మంత్రి వర్గ సహచరులు తమ రాజీనామా పత్రాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించారు.
3. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్.ఎస్, బీజేపీ పార్టీలు కుమ్మకయ్యాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు.
4. వరంగల్ – ఖమ్మం – నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది.

--------------

**NDA MEETING**

కొత్తఢిల్లీలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఎన్.డీ.ఏ భాగస్వామ్య పార్టీలు తమ భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడానికి సమావేశమయ్యాయి. నరేంద్ర మోది నాయకత్వంలో మూడవసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సంబంధించిన కార్యాచరణపై ఈ సమావేశం జరుగుతోంది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనతాదళ్ యూనైటెడ్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నితీష్ కుమార్, లోక్ జనశక్తి పార్టీ రాంవిలాస్ పాశ్వాన్ వర్గం అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ తదితర ఎన్.డీ.ఏ భాగస్వామ్య పార్టీల నేతలు ఈ సమావేశానికి హాజరౌతున్నారు.(NSD)

--------------

**REV. PM – RESIGNATION**

మరోపక్క ప్రధానమంత్రి నరేంద్ర మోది తన పదవికి రాజీనామా చేశారు. ఆయన ఈ ఉదయం రాష్ట్రపతిని కలుసుకుని రాజీనామా పత్రం సమర్పించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేవరకు పదవిలో కొనసాగాలని రాష్ట్రపతి ప్రధానమంత్రి నరేంద్ర మోదికి, ఆయన మంత్రి వర్గ సహచరులకు సూచించారు. కాగా 17వ లోక్ సభను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రద్దు చేశారు. (NSD)

--------------

**CABINET MEETING**

అంతకుముందు ప్రధానమంత్రి నరేంద్ర మోది అధ్యక్షతన ఈరోజు కొత్తఢిల్లీలో కేంద్ర మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, రాజ్ నాథ్ సింగ్ తదితరులు హాజరయ్యారు. నిన్న లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్.డీ.ఏ విజయం సాధించాక ఈ సమావేశం జరిగింది. (NSD)

--------------

**CM – POST RESULTS**

రాష్ట్రంలో బీఆర్.ఎస్, బీజేపీ కుమ్మక్కై లోక్ సభ ఎన్నికల్లో పనిచేశాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ విషయాన్ని నిన్నటి లోక్ సభ ఫలితాలు రుజువుచేస్తున్నాయన్నారు.

అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని కూడా ప్రజలు తిరస్కరించినందున ఆయన కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో ఈరోజు తన నివాసంలో కొత్తగా ఎన్నికైన ఎం.పీలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... బీఆర్.ఎస్ 8 స్థానాల్లో ఉద్దేశ పూర్వకంగా 8 మంది బలహీనమైన అభ్యర్థులను నిలబెట్టి బీజేపీకి లాభం చేకూర్చిందని విమర్శించారు. రాష్ట్రంలో తన 100 రోజుల పాలనకు ప్రజాభిప్రాయ సేకరణగా ఈ సార్వత్రిక ఎన్నికలు నిలుస్తాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే 2శాతం ఎక్కువగా కాంగ్రెస్ 41శాతంపైగా ఓట్లు పొందిందన్నారు. బీఆర్.ఎస్ రాష్ట్రంలో తుడుచుకుపెట్టుకుపోయి, బీజేపీకి ప్రాణంపోసిందని ఆ పార్టీ 35 శాతం ఓట్లు సాధించగలిగిందన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర కాంగ్రెస్, పార్టీ ఇచ్చిన ముఖ్యమైన హామీలను 100 రోజుల్లో అమలు చేయడం తమ విజయానికి కారణమని ముఖ్యమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ కొత్త ప్రభుత్వంతో తమ ప్రభుత్వం సత్సంబంధాలు కొనసాగించి ప్రజాసంక్షేమం కోసం పాటు పడతామని రేవంత్ రెడ్డి చెప్పారు. (MSL)

--------------

**TPCC**

లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీని సాధించడంలో బిజెపి విఫలమైనందున, మనదేశం అతిపెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నట్లయిందని, రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు G నిరంజన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బిజెపి నేతలు నరేంద్ర మోది, అమిత్ షా ల విభజన రాజకీయాలతో ప్రజలు ఆందోళన చెందారనీ, ప్రస్తుతం ఈ తప్పు ప్రచారం నుంచి ఉపశమనం లభించిందని అన్నారు. బిజెపి "చార్ సౌ పార్" అనే నినాదంతో ప్రచారం చేసిందని, ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని వాగ్దానం చేసిందనీ, ముస్లిం రిజర్వేషన్లను తొలగించి, తమ రహస్య ఎజెండాను అమలు చేయడానికి చూసిందనీ నిరంజన్ రెడ్డి విమర్శించారు.

--------------

**EATALA**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి బీజేపీ ప్రత్యామ్నాయ పార్టీ అని మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం ఆ పార్టీ విజేత ఈటల రాజేందర్ అన్నారు హైదరాబాద్ లో ఈరోజు ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలనను మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు తిరస్కరించారని అన్నారు. ఈ స్థానాన్ని తిరిగి చేజిక్కించుకుసేందుకు అధికారపార్టీ అన్ని పన్నాగాలు పన్ని విఫలమైందని విమర్శించారు. 35 శాతం ఓట్లు సాధించి బీజేపీ తన సత్తాచాటుకుందన్నారు. మల్కాజిగిరి, మహబూబ్ నగర్ లోక్ సభ స్థానాలను కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ అందుకు కారణమేంటో ఆలోచించుకోవాలని చెప్పారు. ఇలాఉండగా బీఆర్.ఎస్ పార్టీ బీజేపీతో కుమ్మకై మెదక్ లోక్ సభ స్థానంలో తన గెలుపుకు దోహదపడిందన్న కాంగ్రెస్ ఆరోపణలను ఆ నియోజకవర్గ బీజేపీ విజేత రఘునందన్ రావు త్రోసిపుచ్చారు. హైదరాబాద్ లో ఈరోజు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. (MSL)

--------------

**పెద్దపల్లి**

పెద్దపల్లి ఎంపీగా విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చెన్నూర్ నియోజకవర్గ కేంద్రంలో పర్యటించారు...ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పెద్దపల్లి ఎంపీ వంశీ మాట్లాడుతూ.... తన గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.పెద్దపల్లి ప్రాంతానికి ఇండస్ట్రీస్ వచ్చే విధంగా చేసి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. (PTC)

--------------

**COUNTING**

గత నెల 27 వ తేదిన నిర్వహించిన వరంగల్ - ఖమ్మం - నల్గొండ నియోజకవర్గ పట్టభద్రుల ఉపఎన్నిక మొదటి రౌండ్ ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. కాగా ఓట్ల లెక్కింపు కోసం 2800 మంది సిబ్బందిని నియమించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న అనే నవీన్, BRS పార్టీ నుంచి రాకేష్ రెడ్డి, బిజెపి పార్టీ నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పోటీలో ఉన్నారు. MLC పల్లా రాజేశ్వర్రెడ్డి, జనగాం నియోజకవర్గం నుంచి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికవడంతో, ఈ ఉప

ఎన్నిక అనివార్యమైంది. పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లను కౌంటింగ్ సిబ్బంది ఈ ఉదయం 8 గంటలకు తెరిచారు. పోస్టల్ బ్యాలెట్ లను సాధారణ బ్యాలెట్ పత్రాలతో కలిపారు. మొత్తం మూడు లక్షల 30 వేలకు పైగా ఓట్లను లెక్కిస్తున్నారు. ఈ రాత్రి వరకు మొదటి రౌండు ఎన్నికల ఫలితం వచ్చే అవకాశముంది.

--------------

**LEAD DAY**

ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నారు. ముఖ్యమైన పర్యావరణ సమస్యల పైన అవగాహన పెంచి, కార్యాచరణ చేపట్టేలాగా ప్రోత్సహించేందుకు ఐక్యరాజ్య సమితి నేతృత్వంలో ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు ఈ దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 1972లో మానవ పర్యావరణంపై స్టాక్ హోమ్ సదస్సు చర్చించిన అనంతరం ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రకటించింది. (NSD)

--------------

**పీ.ఎం - DAY**

ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొత్త ఢిల్లీ బుద్ధ జయంతి పార్కులో ఒక మొక్క నాటారు. దేశ వ్యాప్తంగా కోట్లాది మొక్కలు నాటేందుకు ప్రజా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర పర్యావరణ మంత్రి భూపేంద్ర యాదవ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. (NSD)

--------------

**RALLY**

ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఫౌంటెన్ హెడ్ గ్లోబల్ స్కూల్ హైదరాబాద్ లోని హైదర్ నగర్ లో కమ్యూనిటీ ర్యాలీ నిర్వహించి చెరువును శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించింది. ఈ ర్యాలీలో పర్యావరణ కాలుష్యాన్ని నిర్మూలించాలనే నినాదంతో విద్యార్థులు విద్యాసంస్థ అధిపతి సుధారాణి కొయ్య నేతృత్వంలో మౌన ర్యాలీలో పాల్గొన్నారు. (PN)

--------------

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం - కరీంనగర్**

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని, తద్వారా మానవాళికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. (పిటిసి)

--------------

**మంచిర్యాల....**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం తాళ్ల పేట ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది ప్లాస్టిక్ వ్యర్థాలవల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అటవీ పరిసరాలలో ఉన్న ప్లాస్టిక్ ను సేకరించి తాళ్లపేట వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పర్యావరణ ఆవశ్యకతను గురించి ప్రజలకు వివరిస్తూ... అటవీశాఖ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. (PTC)

--------------

**REV PM – RESIGNATION:** Prime Minister, Narendra Modi today met President Droupadi Murmu at Rashtrapati Bhavan and tendered his resignation along with the Union Council of Ministers. The President accepted the resignation and requested the Prime Minister and the Union Council of Ministers to continue in office till the new Government is formed. PM Modi also met Vice President Jagdeep Dhankhar today at the Vice President's enclave. NSD 6

**CM-POST RESULTS:** Chief Minister Revanth Reddy today reiterated that the BRS and BJP colluded and worked together in the Lok Sabha Elections. He said yesterday results proved his point. He demanded Prime Minister Modi to resign immediately as the people of the country rejected his leadership. Addressing the Media conference along with the new MPs-Elect at his residence in Hyderabad, the Chief Minister said the BRS intentionally fielded weak candidates at 8 places only to help the BJP. Stating that he sought votes in the General election as referendum to his hundred-day rule in the State, Revanth Reddy said congress could increase votes up to over 41 per cent an increase of 2 per cent from the Assembly elections. He further said the BRS has been wiped out of the State and gave life to the BJP which secured about 35 per cent votes. He attributed the rise of Congress party, to Rahul Gandhi's padayatra and the implementation of key guarantees by his